# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 314 పేజీలు - 6 శుక్రవారం 04 అక్టోబర్ 2024

## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

## మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి




● 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా ..? ● మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే ● పదేళ్ల పాటు అప్పలు .. తిప్పలు తప్ప మరోటి లేదు ● తప్పలు...అప్పలను సరిదిద్దుతూ పోతున్నాం ● పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే ● బిఆర్ఎస్ తీరుపై నిప్పలు చెరిగిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళు ్తన్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో

వివరాలు 2లో

## పేదలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రతాపం: కిషన్‌రెడ్డి



**తొలిఅక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** పేదలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రతాపం చూపుతున్నారని బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైడ్రా పేరుతో కూల్చివేతలు ఆపాలని సీఎంకు విజ్ఞప్తి చేశామన్నారు. నాంపల్లిలోని బిజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో భారాస ప్రభుత్వం..మూసీ సుందరీకరణ చేయాలని ఆలోచించింది. ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే వెనక్కి తగ్గింది. డ్రైనేజీ సమస్య పరిష్కరించకుండానే మూసీ సుందరీకరణ చేయాలని చూస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ కలిసి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చవద్దని ప్రభుత్వాన్ని కోరాం. విధ్వంసాన్ని ఆపాలని సీఎంకు లేఖ రాశాను. ప్రజల ఆవేదనను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడం న్యాయం కాదని కిషన్‌రెడ్డి అన్నారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా కిషన్‌రెడ్డి స్పందించారు. ఆమె వ్యాఖ్యలను ఖండించారు. మహిళలు, కుటుంబాల గురించి మాట్లాడటం భారాస, కాంగ్రెస్ పార్టీలకు అలవాటైందని విమర్శించారు.ఫోన్ ట్యాపింగ్‌లో

వివరాలు 2లో

## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

● ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా ● మాజీమంత్రి హరీష్ రావు ఆరోపణ



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సమీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా.. లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి.. మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో

వివరాలు 2లో

## మీ మనోభావాలను దెబ్బ తీయడం మా ఉద్దేశం కాదు: మంత్రి కొండ సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03:** బీఆర్ఎస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విమర్శించే క్రమంలో సినీ ఇండస్ట్రీ గురించి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరైనా మనస్తాపానికి గురైతే వాటిని బేషరుతగా వెనక్కు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. దీంతో ఆమె సోషల్ మీడియా వేదికగా

వివరాలు 2లో

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్




## ఓటర్ల తుది జాబితా విడుదల

● స్థానిక పోరుకు ఎన్నికల కమిషన్ సంసిద్ధత



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలో 12,867 పంచాయతీల్లో 1,67,33,584 మంది ఓటర్లున్నట్టు తెలిపింది. ఇందులో 82,04,518 పురుషులు, 85,28,573 మహిళలు, 493 ఇతరులు ఉన్నారని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పురుషుల కన్నా మహిళలే అత్యధికంగా ఉన్నట్టు ఈసీ గణాంకాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం వార్డులు, పంచాయతీల రిజర్వేషన్ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. రిజర్వేషన్ల పక్రియ కొలిక్కి వస్తేనే ఎన్నికల నిర్వహణకు అడుగులు ముందుకు పడే అవకాశం ఉంది. కులగణన పూర్తి చేసిన తరువాతే రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో కులగణన పూర్తయి, రిజర్వేషన్లు ఖరారయ్యాకే ఎన్నికలు జరగనున్నాయి.

## వైవాహిక అత్యాచారం నేరం కాదు: కేంద్రం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 03:** వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే తగిన విధంగా శిక్షలు ఉన్నాయని వెల్లడించింది. ఇది చట్టబద్ధమైన అంశానికి మించిన సామాజిక సమస్య అని.. సమాజంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని తెలిపింది. అందుకే దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు భాగస్వామ్యపక్షాలతో విస్తృత సంప్రదింపులు జరపాల్సిన అవసరముందని స్పష్టం చేసింది. సర్వోన్నత న్యాయస్థానం లో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది.వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలంటూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖల య్యాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలోకి రాదని.. అన్ని రాష్ట్రాలు లేదా ఇతర భాగస్వామ్య పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకో కుండా దీనిపై ఓ నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది.



## ఈ వివాదాన్ని ఇంతటితో ముగించండి: సినీ ప్రముఖులకు పీసీసీ చీఫ్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండ సురేఖ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సినీ ప్రముఖులు తీవ్రంగా స్పందించారు. సోసల్ మీడియాలో మంత్రి వ్యాఖ్యలు ఖండిస్తూ పోస్టులు పెడుతున్నారు. దీంతో కాంగ్రెస్ టీపీసీసీ చీఫ్ వెంటనే రంగంలో దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేశారు."సినీ ప్రముఖులకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి.. ఈ ఎపిసోడ్‌ని ఇంతటితో ముగించండి. మంత్రి కొండా సురేఖ భేషరతుగా వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నారు. ఇరువైపులా మహిళలే ఉన్నారు. ఇక్కడికే ముగిస్తే సమంజసంగా ఉంటుంది. కేటీఆర్ సోషల్ మీడియాలో మంత్రి మీద చేసిన ట్రోల్స్ కూడా సినిమా పెద్దలు గమనించాలి" మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## పుష్ప-2తో ఐటిసి మంగళదీప్ భాగస్వామ్యం




**తొలి అక్షరం/కరీంనగర్, అక్టోబర్ 03 :** ప్రముఖ అగరబత్తిల బ్రాండ్‌లలో ఒకటైన ఐటిసి మంగళదీప్, నటుడు అల్లు అర్జున్ నటించిన ' పుష్ప-2 ది రూల్'తో అధికారిక భక్తి భాగస్వామిగా జట్టు కట్టినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ఐటిసి మంగళ్‌దీప్ తమ కో-బ్రాండెడ్ లిమిటెడ్ ఎడిషన్ మంగళ్‌దీప్ సెంట్ 3 ఇన్ 1 అగర్బత్తి ప్యాక్ ను విడుదల చేసింది. ఐటిసి లిమిటెడ్ మ్యాచెస్, అగర్బత్తి వ్యాపార విభాగ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ మాట్లాడుతూ ఈ ప్యాక్ మొదట దక్షిణ భారత మార్కెట్లో విడుదల చేయబడుతుందని, తర్వాత ఇ-కామర్స్ చానెళ్ళ ద్వారా దేశ వ్యాప్తంగా ఇతర మార్కెట్‌లకు విస్తరించ బడుతుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు రవి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం తమ చిత్రం యొక్క స్ఫూర్తిని మంగళదీప్ వారసత్వం యొక్క గొప్ప సంప్రదాయంతో విలీనం చేస్తుందన్నారు.

## కెటిఆర్, హరీష్ రావుపై కేసు నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** ఎమ్మెల్యేలు కేటిఆర్, హరీష్ రావుపై సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎంపి రఘునందన్ రావు, తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై బిఆర్ఎస్‌కు చెందిన సోషల్ మీడియా టీం ట్రోలింగ్ చేశారు. దీనిపై మంత్రి కొండా సురేఖ, ఎంపి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటిఆర్, హరీష్ రావులే తమ అనుచరులతో సోషల్ మీడియాలో అసభ్యంగా ట్రోలింగ్ చేయించారని మంత్రి సురేఖ, ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. ఈ మేరకు రఘునందన్‌రావు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మరో షాక్..

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు మరోసారి షాక్ తగిలింది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల అనర్హతపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. సింగిల్ బెంచ్ తీర్పును అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేయగా తీర్పుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్ట్ డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈనెల 24న వాదనలు వింటామని చెప్పింది. ఎమ్మెల్యేల అనర్హతపై 20 రోజుల క్రితం సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన సంగతిత తెలిసిందే. షెడ్యూల్ ఖరారు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. దానం, కడియం, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును గతంలో బీఆర్ఎస్ ఆశ్రయించింది.

## మీ మనోభావాలను దెబ్బ తీయడం మా ఉద్దేశం కాదు: మంత్రి కొండ సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

స్పందించారు. తన వ్యాఖ్యలను ఉపసంహ రించుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. మహిళల పట్ల ఒక నాయకుడు చిన్న చూపు ధోరణి ప్రశ్నించడమే కానీ మీ మనోభావాలను దెబ్బతీయడం కాదంటూ మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. నా వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడిగా చిన్న చూపు ధోరణని ప్రశ్నించడమే కానీ సినీనటి సమంత, మనోభాలను దెబ్బతీయాలని కాదు అంటూ కొండా సురేఖ వివరణ ఇచ్చారు. స్వయం శక్తితో మీరు ఎదిగిన తీరు నాకు కేవలం అభిమానం కాదు..అదర్శం. నా వ్యాఖ్యలపట్ల మీరు కానీ...మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే నా వ్యాఖ్యలను పూర్తి ఉపసంహరించుకుంటున్నాను. మీరు అపార్థంగా భావించవద్దు అంటూ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. కొండాసురేఖ,ఇక నాగచైతన్య, సమంత విడిపోవడానికి మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. చాలా మంది హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకుని విడాకులు తీసుకోవడానికి కేటీఆర్ కారణమంటూ సంచలన ఆరోపణలు చేశారు.



# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి

**- సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్**
**- 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ**
**- రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు**
**- సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్‌కు కట్టడి**
**- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్ - రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా చర్యలు: సీఎం**



**తొలి అక్షరం/హైదరాబాద్,03:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు కనీస మద్దతు ధర (MSP)కు అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని స్పష్టం చేశారు.ఖరీఫ్ ధాన్యం సేకరణ ఏర్పాట్లపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కవీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.ధాన్యం సేకరణకు సంబంధించి ముఖ్యమంత్రి అనేక సూచనలు చేశారు. ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లోపే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా 7 వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పగా, అవసరమైన చోట కలెక్టర్లు అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.ప్రస్తుత సీజన్ లో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు, తప్పులు జరగకుండా జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి.ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించి, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచులపైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలి.తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించరాదు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా ధాన్యం సేకరణ ప్రక్రియలో పాల్గొనాలి.కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. సమస్యల పరిష్కారానికి పౌర సరఫరాల శాఖ విభాగంలో 24/7 కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు.

## మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## పేదలపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రతాపం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సెలబ్రిటీలను టార్గెట్ చేశారు : నాగ చైతన్య-సమంత విడాకుల గురించి మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మర్యాదపూర్వకంగా మాట్లాడని నేతలను మీడియా సంస్థలు బహిష్కరించాలని అన్నారు. కుటుంబ వ్యవహారాలు , వ్యకిగత విషయాలు రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని కిషన్‌రెడ్డి అన్నారు. మర్యాదపూర్వకంగా మాట్లాడని నేతలను మీడియా సంస్థలు బహిష్కరించాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, వ్యకిగత విషయాలు రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదని కిషన్ రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది పెద్ద నేరమని, ఒకరి సంభాషణను వినడం తప్పని అన్నారు. భార్య భర్తలు , వ్యాపార వేత్తలు, సెలబ్రిటీలను టార్గెట్ చేశారని ఆరోపించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మొదలు పెట్టారని, సీఎం రేవంత్ ఇప్పుడు కొనసాగిస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కొడుకుకు అయితే అడ్డూ అదుపు లేదని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాష చాలా ఇబ్బందిగా ఉందని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతల వల్ల పేరు వస్తుందంటే కరెక్ట్ కాదన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశానని, కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో వేలాదిమంది పేదలు రోడ్డున పడే అవకాశం ఉందని హెచ్చరించారు.హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ చాలా హామీలు ఇచ్చిందని, ఆర్థిక ఇబ్బందుల్లో హిమాచల్ ప్రదేశ్ కొట్టుమిట్టాడుతోందని ఆరోపించారు. కర్ణాటకలో కూడా అదే పరిస్థితి ఎదుర్కొంటోంద,ఇ ఆ రాష్ట్రాల తర్వాత తెలంగాణ కోలుకోలేని ఆర్థిక ఇబ్బందిని చూడబోతుందని హెచ్చరించారు. హైడ్రా కోసం విధి విధానాలు రూపొందించే సమయంలో ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సలహా ఇచ్చారు. ఇళ్లను కూల్చి వేసే సమయంలో పసి పిల్లల అర్తనాథలు రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

**- అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం**
**- సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.




## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నారని విమర్శలు చేశారు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు.రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ÷ర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామని హెచ్చరించారు. రైతుల పోరాటానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ శివారులో ఫార్మాసిటీ ఏర్పాటు చేయకుంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కోరారు. మూసీని మంచిగా చేస్తానని ఫార్మాసిటీ పేరుతో మంజీరా నదిని కలుషితం చేస్తావా అని ప్రశ్నించారు. భూసేకరణను అడ్డుకుంటామని.... తానే వచ్చి బుల్డోజర?లకు ఎదురు నిలబడతానని అన్నారు. రేవంత్‌ది నకిలీ ఇందిరమ్మ పాలన అని విమర్శించారు. సీఎం కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు మారారని విమర్శించారు. పోరంబోకు, రాళ్లురప్పల భూముల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని.. వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని హరీష్‌రావు కోరారు.

## ఇసుక అక్రమ రవాణా కట్టడిలో విఫలం.. సీఐలు, ఎస్ఐలపై వేటు వేసిన ఐజీ..!

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 03 :** మల్టీజోన్-2లోని తొమ్మిది జిల్లాల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన పోలీసులపై ఐజీ వీ సత్యనారాయణ చర్యలు చేపట్టారు. ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను వీఆర్‌లో పెడుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఓ సీఐ, 14 మంది ఎస్ఐలను బదిలీ చేశారు. తాజాగా సంగారెడ్డి రూరల్, తాండూరు రూరల్, తాండూర్ టౌన్ సీఐలతో పాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్, పెన్ పహాడ్, వాడపల్లి, హాలియా ఎస్ఐలను వేకెన్సీ రిజర్వ్‌లో పెట్టారు. కొందరు అధికారులకు ఇసుక రవాణాలో ప్రత్యక్ష, పరోక్ష సహకారం ఉందని.. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో వీరందరినీ లూప్‌లైన్‌కు బదిలీ చేయనున్నట్లు చెప్పారు.ఇప్పటికే అడవిదేవీపల్లి, వేములపల్లి, నార్కట్‌పల్లి, చండూర్, మాడుగులపల్లి, తిప్పర్తి, చింతలపాలెం, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, అచ్చంపేట్, బొంరాస్‌పేట్, తాండూర్, చిన్నంబావి ఎస్‌లను బదిలీ చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వ ఆదాయానికి గండిపతుతుందని.. వాగులు, నిషేధిత నదీ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా ఇసుకను తవ్వితే పర్యావరణ సమత్యులతకు భంగం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వంతో పాటు డీజీపీ అక్రమ రవాణాపై సీరియస్‌గా ఉన్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నట్లు ఇసుక అక్రమ రవాణాకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సిందేనన్నారు. అలాగే ఇసుక అక్రమ రవాణా వసూళ్లకు పాల్పడిన కొండమల్లేపల్లి హోంగార్డ్, జడ్చర్ల కానిస్టేబల్‌ను డీఏఆర్‌కి అటాచ్ చేసినట్లు చెప్పారు. వీటితో పాటు పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసినా చర్యలుంటాయన్నారు. బాధ్యతాయుతమైన సర్కిల్ ఇన్‌స్పెకర్‌గా పని చేస్తూ ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో అలసత్యం వహించిన, దర్యాప్తులో అవకతవకలకు పాల్పడిన వికారాబాద్ టౌన్ సీఐ ఏ నాగరాజును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# దేవుడు ఎక్కడో లేడు మనిషి రూపంలో ఉన్నాడు

**- దహన సంస్కారాలు చేసిన గ్రామ ప్రజలు**


తొలి అక్షరం
తెలుగు దినపత్రిక

పెద్ద మనసుతో సహాయం చేద్దాం ఒక్క నిండు ప్రాణాన్ని కాపాడుదాం

- జరుపుల మలుసూరు వెంకటి

తొలి అక్షరం/ఇనుగుర్తి, సెప్టెంబర్ 26: ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్దతండ గ్రామానికి చెందిన జరుపుల మలుసూరు సన్నాఫ్ వెంకటి గత మూడు రోజుల క్రితం వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో ఆపరేషన్ అయి చికిత్స పొందుతున్నాడు హాస్పిటల్ మెడిసిన్ అందుబాటు లో లేని సామాగ్రి కి చాలా ఖర్చు ఐతుంది నా పేదరికం ని నా బాధను చూసి నన్ను బతికించ వాలని కోరుణ విలపిస్తున్నాడు ఎవరన్నా దాతలు మీకు తోచిన ఆర్థిక సహాయం చేయగలరు అని మనవి.ఫోన్ పే నంబర్ , గూగుల్ పే నంబర్......7036877931 ఈ నంబర్ పెద్ద మనసుతో సహాయం చేద్దాం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుదాం.

www.tholiaksharam.com
27 Sep 2024 - Page 5





**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 3:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్దతండ గ్రామానికి చెందిన జరుపుల మలుసూర్ సన్న వెంకటి సెప్టెంబర్ 26 రోజున తొలి అక్షరంలో పెద్ద మనసుతో సహాయం చేద్దాం నిండు ప్రాణాన్ని కాపాడుదాం అనే వార్తను ప్రచురించాం జరిగింది కొంతమంది దాతలు అన ఆరోగ్యం కోసం ముందుకొచ్చి సహాయం చేశారు కానీ ఈరోజు ఉదయం మరణించారు. వారికి దహన సంస్కారాలకు డబ్బులు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన తండావాసులు తలోక చేయి వేసి దహన సంస్కారాలు చేశారు.

# మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య ..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 03 :** ఎ పని చేయాలేమోనని మనస్తాపం చెంది యువకుడు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండలంలోని నైనాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు కథనం ప్రకారం నై గ్రామానికి చెందిన ఏర్పుల వెంకటమల్లు (38) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ప్రమాద వశాత్తూ నాల్గు నెలల క్రితం చేతికి గాయం కావడంతో ఇంటివద్దనే ఉంటున్నాడు ,చేతికి గాయం కారణంగా భవిష్యత్తు లో ఏపని చేయలేమోనని మనస్తాపం చెంది ఊరీరి చివర న ఉన్న చెట్టుకు తాడుతో ఉరీరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి భార్య ఎర్పుల సరిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.**మృతుడికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నివాళులు..**నైనాల గ్రామానికి చెంది డ్రైవర్ ఎర్పుల వెంకటమల్లు మృతదేహాన్నికి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కొల్పోవద్దని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు దండేంపల్లి వెంకట సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బాబురావును పరామర్శించిన ఎంపీ బలరాం నాయక్

**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 3:**మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామ తార ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపి పోరిక బలరాం నాయక్ గురువారం బాబురావు స్వగృహానికి వెళ్లారు. స్వర్గీయ రామతార చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబురావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎంపీ వెంట కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్,హెచ్ వెంకటేశ్వర్లు,మేకల వీరన్న, అల్లం నాగేశ్వరరావు,చిన్నాల కట్టయ్య,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ తల్లి విగ్రహానికి భూమి పూజ

**- బతుకమ్మ తల్లి విగ్రహా ఏర్పాటుకు ముందుకు వచ్చిన మామిడి కుటుంబం**

**- హర్షం వ్యక్తం చేసిన అయ్యగారిపల్లి ప్రజలు**



**తొలి అక్షర/ఇనుగుర్తి, అక్టోబర్ 03:** ఇనుగుర్తి మండలం లోని అయ్యగారిపల్లి గ్రామంలో మామిడి వంశ కుటుంబ సభ్యుల సహకారం తో అయ్యగారి పల్లె కేక్కర్లవాని కుంట సమీపంలో బతుకమ్మ తల్లి విగ్రహానికి పూజారి యోగి సమక్షంలో మామిడి సోమయ్య చేతుల మీదుగా మామిడి కుటుంబ సభ్యులు,అయ్యగారిపల్లి గ్రామ ప్రజల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మామిడి బ్రదర్స్ మాట్లాడుతూ సమాజ సేవలో మా వంతు ప్రయత్నం ఎల్లపుడు ఉంటుందని తెలియపర్చారు..ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మామిడి వారి కుటుంబంను అయ్యగారిపల్లి ప్రజలు గుర్తించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మామిడి సోమయ్య, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మాజీ ఎంపీటీసీ మామిడి జనార్దన్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మామిడి వీరభద్రయ్య ,రైతు కోఆర్డినేటర్ మాలోత్ మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా,బానోత్ సూర్య నాయక్,మలిశెట్టి శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్లవెంకన్న,మామిడి సారయ్య,మామిడి వీరన్న ,బొల్లు కృష్ణ,మెట్టు రాజు,పూజారి రాములు, మాచర్ల కృష్ణమూర్తి,మామిడి కిరణ్,మార్క సారయ్య, బొల్లు సంపత్, స్టాలిన్ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోలెవెల్ క్రాస్ వే కల్వర్టు పనులను పరిశీలించిన శాసనసభ సభ్యులు దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 3:** మండలంలోని వెంకటాపురం తోమనపల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ కాజ్వే కల్వర్టు గత వర్షాలకు దెబ్బతినడంతో లో లెవెల్ కాజ్వేని సందర్శించి కాజ్ వే కల్వర్ట్ మరమ్మతు పనులను పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కాజ్ వే కల్వర్టు మరమ్మత్తు పనులను పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నర్సంపేట కోర్ట్ ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్ బీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్ నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా ఈర్ల రాజు

**- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 3:** దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లె గ్రామానికి చెందిన ఈర్ల రాజు ను బీసీ యువజన సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగానియమిస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఈర్లరాజు మాట్లాడుతూ.. ఈనానియామకానికి సహకరించినజాతీయ,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ నన్ను గుర్తించి యువజన సంఘం జిల్లా కార్యదర్శి గా నియమించిన డ్యాగల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీల సుధాకర్,దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, కోల అజయ్,రాజేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి 2 లక్షల రుణమాఫీ చేయిస్తాం......

**- రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.....**

**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 3:** తొర్రురు డివిజన్ కేంద్రం లోని పార్టీ ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ఈ నెల 4 వ తారీఖున పాలకుర్తి నియోజకవర్గం తొర్రురు మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని చేపట్టనున్న ధర్నా కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారు సత్యవతి రాథోడ్ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు ఈ కార్యక్రమం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సోమేశ్వరరావు మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య బిందు శ్రీనివాస్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి కుర్ర శ్రీనివాస్ ఎన్నమనేని శ్రీనివాస్ కర్నే నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# కాసం షాపింగ్ మాల్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి కుప్పకూలిన స్టేజి.....

**- స్టేజి కూలి కాళ్లు విరిగి ఆసుపత్రి పాలైన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),అక్టోబర్ 3:** తోరూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక మోహన్ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి విచ్చేయగా వారిని చూడటానికి పెద్ద ఎత్తున వచ్చిన అభిమానులు పార్టీ కార్యకర్తలు అభివాదం చేసే కార్యక్రమంలో ఒక్కసారి స్టేజి కూలగా ఈ ఘటనలో హీరోయిన్ ప్రియాంక మోహన్ క్షేమంగా బయటపడగా ఝాన్సీ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు ఆమెను వెంటనే స్థానిక నాయకులు ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనకు కారణం కాసం షాపింగ్ మాల్ నిర్వాకుల నిర్లక్ష్యానికి పరిమితికి మించి స్టేజిపై నాయకులు నిర్వాహకులు ఉండడమే దీనికి కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇంటి నెంబర్, సిసి రోడ్లు, కరెంటు సమస్యలు పరిష్కరించాలి

**- కురవి ఎంపీడీవోకి వినతి**

**- సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్ కట్ల కృష్ణయ్య..**



**తొలి అక్షరం/కురవి, అక్టోబర్ 3:** ఈరోజు కురవి మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య గార్లు మాట్లాడుతూ.. కురవి మండల కేంద్రంలోని గత ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడి నాసిరకంగా నిర్మించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస సౌకర్యాలు రోడ్లు, కాలువలు, కరెంటు, ఇంటి నెంబర్లు అందించలేదు కావున డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నటువంటి 30 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం బాత్రూం ఓడలు వేయకుండా వదిలిపెట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి ఊట పట్టి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. కావున తక్షణమే స్థానిక ఎంపీడీవో గారు పంచాయతీ కార్యదర్శి గారు స్పందించి వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు మరియు అదే విధంగా కాంట్రాక్టర్ పై చట్టరీత్య చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని కోరారు లేనియెడల కలెక్టర్ ఆఫీసును 30 కుటుంబాలతో ముట్టడిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బత్తిని వీరభద్రం, బాబు,వీరన్న,నరేష్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ సర్కార్

**- ఇనుగుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 03:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తుందని ఇనుగుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైడ్రా పనితీరుపై అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరో విధంగా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉండగా హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పలు సందర్భంలో మాట్లాడారని గుర్తు చేశారు. తీరా అధికారం కోల్పోయాక కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో హైదరాబాద్ లోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, బి ఆర్ ఎస్ నాయకులు ఇకనైనా అలాంటి ప్రయత్నాలు మానుకోవాలని కూరెల్లి సతీష్ హెచ్చరించారు. అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడిన కెసిఆర్ సర్కారును ప్రజలు గద్దె దించినా బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు తీసుకుంటే తప్పేంది అని ప్రశ్నించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో హైదరాబాద్ ప్రజలు వరదలతో ప్రాణాలు కోల్పోతుంటే చూస్తూ కూర్చున్న మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని వ్యంగంగా అన్నారు. హైదరాబాదులోని ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు హైడ్రా పని చేస్తుందని పేర్కొన్నారు. చెరువులను కుంటాలను కబ్జా చేసి అక్రమ కట్టడాలను నిర్మించి ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని కుల్ల యాకాంతం అన్నారు. ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంస్కరణలను ప్రవేశపెడుతున్న తరుణంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం మానుకోవాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వరదల సమయంలో హైదరాబాద్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు తరానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహబూబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నియోజకవర్గాన్ని గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కూరెల్లి సతీష్ తెలిపారు.

## చెన్నారావుపేటలో దేవి శరన్నరాత్రి ఉత్సవాలు

**- కంది కృష్ణ చైతన్య రెడ్డి ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 3:** చెన్నారావుపేట మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి విగ్రహన్ని కంది కృష్ణా చైతన్య రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కంది కృష్ణాచైతన్యరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానం అందించడంతో అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో దేవి ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి మాలలు ధరించి దుర్గాదేవి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సంచులు తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్3:** హనుమకొండలోని మల్లిఖాంబా మనోవికాస కేంద్రంలో అంగవైకల్యం కలిగిన పిల్లలు తమలో ఉన్న నైపుణ్యంతో తయారుచేస్తున్న ప్లాస్టిక్ రహిత సంచులు తయారీ యూనిట్ కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.పిల్లలలో ఉన్న నైపుణ్యత పట్ల ఎమ్మెల్యే మంత్రముగ్ధులయ్యారు. సమాజంలో అన్ని ఉండికూడా శ్వాశక్తితో బ్రతకలేని ఎంతో మందికి మల్లికాంభ మనోవికాస కేంద్రం పిల్లలు ఆదర్శమని అన్నారు.క్లాత్ తో కూడిన బ్యాగులను తమ సహస్రలతో చేయడం పట్ల అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే.మహానగరంలోని ప్రముఖ వ్యాపార(కూరగాయల మార్కెట్, చిరు వ్యాపార సముదాయలు )కేంద్రలలో ఉపయోగించేలా ప్రచారం చేయాలనీ ఎమ్మెల్యే కోరారు.ప్లాస్టిక్ రహిత సంచులు ఉపయోగించడం వలన పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని వెల్లడించారు.బతుకమ్మ సందర్భంగా కేంద్ర ఆవరణలో పిల్లలు అందరు బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా మల్లిఖాంభ మనోవికాస కేంద్ర నిర్వాహకులను అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే నాయిని.ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం,డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్,మాజీ కార్పొరేటర్ అబూబాకర్,టీపీసీసీ సోషల్ మీడియా నేహాల్ మల్లికాంబ మనోవికాస చైర్మన్ రామ్ లీలా,సదానందం,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయలలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు**









**తోలి అక్షరం/పాపన్నపేట, అక్టోబర్ 3:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈనెల 12 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. అమ్మవారి ఆలయం ముందు నుండి మంజీరా నది పరవాళ్ళు తొక్కుతుండడంతో గత కొంతకాలంగా రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఏడుపాయలలోని గోకుల్ షెడ్ లో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం నుండి గోకుల్ షెడ్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి గోకుల్ షెడ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా తొగిట పీఠాధిపతి మాధవ నంద స్వామి తోపాటు స్థానిక పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తూ రాజగోపురానికి తీసుకెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మండల సీనియర్ నాయకులు గోవిందు నాయక్. మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్శా నర్సింలు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **బాల త్రిపుర సుందరి దేవిగా...** మొదటి రోజైన గురువారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా ముదురు పసుపు రంగులో దర్శనమిచ్చారు. రెండవ రోజు అయిన శుక్రవారం గాయత్రి దేవి రూపంలో గులాబీ రంగులో దర్శనమివ్వనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు.

## కుటుంబ డిజిటల్ స్మార్ట్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**- డిజిటల్ స్మార్ట్ కార్డ్ కార్యక్రమాన్ని నాయకులు అధికారులు విజయవంతం చేయాలి**




**తొలి అక్షర/నర్సంపేట, అక్టోబర్ 3:** నర్సంపేట పట్టణం 18 వ డివిజన్లో డిజిటల్ స్మార్ట్ కార్డ్,పైలెట్ ప్రాజెక్టును నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్ లాగా కాకుండా అన్నిటిని కలిపి ఒక్కటే స్మార్ట్ కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు దృష్టికి తీసుకువెళ్లి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి,తాహసిల్దార్ రాజకుమార్,కమిషనర్ జొన్న, పీసీసీ సభ్యులు పెండెంరామానంద్, పట్టణ అధ్యక్షుడుబత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్లు ఎలకంటివిజయకుమార్.మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మోసాన్ని విఫలం చేసిన కెనరా బ్యాంకు

**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 3 :** ఖమ్మం నగరంలోని జుబిలిపుర కెనరా బ్యాంక్ శాఖలో ఒక సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ గ్రూపులకి సంబంధించిన మెప్మ ఆర్పీ చేసిన విఫలయత్నం నివ్వెరపరిచింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం నగరంలోని కెనరా బ్యాంక్ కి గత కొన్ని రోజులక్రితం వేరే బ్యాంక్ లోని హెల్ప్ గ్రూప్ లోన్ లని టేకోవర్ చేసికొని లోన్ సౌకర్యం కల్పించాలని విన్నపాలు వచ్చాయి. బ్యాంక్ వారు నియమాలనుగుణంగా కావల్సిన పత్రాలని సమర్పించాలని సూచించారు. తదుపరి అవసరమైన పరిశీలన చేసి బ్యాంక్ లోన్ మంజూరు చేసారు. ఈ ప్రక్రియలో భాగంగా గ్రూప్ సభ్యుల ఖాతాలోకి జమ చేయవలసిన సమయంలో కెనరా బ్యాంక్ సిబ్బంది గ్రూప్ సభ్యులను విచారిస్తుండగా, గ్రూప్ లీడర్లు తమకు 20 లక్షల రుణం మంజూరు అయినట్టు మెసేజ్ వచ్చినదని కానీ వారికి 10 వేలు రూపాయలు సబ్సిడీ వచ్చింది, తిరిగి వాటిని చెల్లించవలసిన అవసరం లేదు అని మెప్మా రిసోర్స్ పర్సన్ చెప్పినట్లుగా తెలిపినట్లు గురు సభ్యులు బ్యాంక్ సిబ్బందికి తెలిపారు. తమకు ఈ లోన్ తో ఎటువంటి సంబంధం లేదని 20 లక్షల రుణం గురించి తమకు చెప్పకుండా 10000 సబ్సిడీ వస్తుందంటే మాత్రమే తాము అప్లికేషన్పై సంతకాలు పెట్టామని వారు వివరించారు. సభ్యుల సమాచారం మేరకు జరిగిన మోసపూరిత చర్యని బ్యాంక్ వారు గుర్తించి సంబంధిత మెప్మా ఖమ్మం విభాగం వారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేల భరోసా పొందారు. అటుపిమ్మట బ్యాంక్ సిబ్బంది అన్నీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లని ఉద్దేశిస్తూ, ఏ ఊరి నుండి అయిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లు ఋణాలు అవసరం ఉన్నట్లయితే బ్యాంక్ వారిని నేరుగా సంప్రదించి లబ్ధి పొందగలరని సూచించారు. ఇట్టి మోసపూరిత చర్యని సకాలంలో గుర్తించి పెద్ద మోసాన్ని కెనరా బ్యాంకు చాకచక్యంగా స్పందించి నివారించగలిగారు. సకాలంలో కెనరా బ్యాంకు స్పందించిన తీరు అద్భుతం అని చెప్పవచ్చు. బ్యాంకు ఎంత జాగ్రత్త గా కస్టమర్ సేవలు అందిస్తున్నాయి అనే విషయాన్ని మరోసారి రుజువు చేశారు. మోసానికి పాల్పడ్డ మెప్మా రిసోర్స్ పర్సన్ పై కెనరా బ్యాంక్ చట్టపరమైన చర్యల్ని తీసుకుంటామని తెలియజేసినది.

## రుణగ్రహీత వ్యాపారంలో మనుగడ సాగించడానికి సహాయం చేయాలి

**- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్3:** వ్యాపారవేత్తల నుండి వారి జీవితాన్ని దుర్భరం చేస్తూ బ్యాంకులు భారీ భారీ వడ్డీలను వసూలు చేస్తున్నాయి. బ్యాంక్ ఛార్జీలు చాలా ఎక్కువగా ఉన్నాయి వడ్డీ ఛార్జీలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ఈ తరుణంలో వ్యాపారవేత్తలు ఛార్జీలు చెల్లించడానికే పరిమితమవుతున్నారు.రుణ సదుపాయాన్ని పొడిగించే ఉద్దేశ్యం ఓడిపోయింది.బ్యాంకులు విచక్షణారహితంగా నిర్దాక్షిణ్యంగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే ఖాతా నుండి డబ్బును తీసివేస్తున్నాయి.గ్యారెంటీగా ఆస్తి రక్షణకు, భద్రతకు పెట్టడం ద్వారా కొలేటరల్ సెక్యూరిటీని తీసుకొని రుణాన్ని పొడిగించినప్పుడు వడ్డీ వసూలు చేయడం దాదాపు రోజువారీ ప్రక్రియ కానీ,మార్కెట్లో ఆస్తి విలువ భారీగా పెరిగినప్పటికీ లోన్ మొత్తం పెంచబడదు.వ్యాపారస్తుల సంపాదన బ్యాంకర్లకు మాత్రమే, వారు ఎలా మనుగడ సాగించాలనే ఆసక్తిని సర్దుబాటు చేస్తున్నారు.బ్యాంకర్లు మానవ హక్కులను అత్యంత ఉల్లంఘిస్తున్నారు.బ్యాంకర్లు మాత్రమే తమ బ్యాలెన్స్ షీట్ను పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మానవతా దృక్పథం గురించి అస్సలు ఆలోచించరు. వ్యాపారస్తుల రుణాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి కొత్త మార్గదర్శకాలు ఉండాల్సిన అవసరమెతైనా ఉంది.ఆ నిర్మాణం మానవీయ కోణంలో ఉండాలి.కొత్త మార్గదర్శకాలలో వ్యక్తిగత వృత్తిపరమైన వృద్ధితో పాటు బ్యాంకర్ల వృద్ధికి సంబంధించి మేధావుల సర్కిల్, వ్యాపార, రాజకీయ, మీడియా వర్గాల్లో భారీ చర్చ జరగాలి. ముఖ్యంగా కరోనా ప్రభావం తర్వాత ఈ ముప్పు చాలా ఎక్కువగా ఉంది. చాలా మంది రుణగ్రహీతలు దివాళా తీశారు. కిస్తులు చెల్లించని కారణంగా తక్కువ రేటుతో తాకట్టు పెట్టిన ఆస్తిని వేలం వేయడానికి దారి తీస్తుంది.ఈ కార్యక్రమములో అధికార దుర్వినియోగము, పక్షపాత వైఖరికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఈ వేలం ఆపివేయబడాలి, మార్కెటింగ్ విలువపై ఆధారపడి వృద్ధిని పెంచాలి. రుణగ్రహీత వ్యాపారంలో మనుగడ సాగించడానికి లేదా నిలదొక్కుకోవడానికి సహాయం చేయాలి.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాస్తారామన్కి ఫెడరేషన్ ఆఫ్ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## పద్మాక్షి అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్3:** దేశి శరన్నవత్రి ఉత్సవాలలో భాగంగా ఈ రోజు హనుమకొండ లోని పద్మాక్షి దేవాలయంలో శ్రీ పద్మాక్షి అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.అంతక ఎమ్మెల్యే దంపతులు శేయా గణపతి, అమ్మవారి పాదాలను దర్సించుకున్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద వాయిద్య మంత్రాలతో స్వాగతం పలికారు.ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు కౌటిల్ రెడ్డి, తోట పవన్,డివిజన్ అధ్యక్షులు సైండ్ల శ్రీకాంత్,కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఽ

## అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు

**- ఒక్క డిజిటల్ కార్డు ద్వారా ఎన్నో ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు**

**- నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు డివిజన్లు ఎంపిక - వారం రోజులు సాగే ప్రక్రియను ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని వివరాలు అందించగలరు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్3:**ఒకే కార్డు అనేక ప్రయోజనాల నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారాని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట 48వ డివిజన్ దర్గా రామాలయం గుడి దగ్గర జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే గార్లతో కలిసి డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 7వ తేదివరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు.డిజిటల్ కార్డు ద్వారా రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ,రైతు భీమా, రైతు భరోసా, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఆసరా పేన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.30 శాకాలు 30 రకాల ప్రయోజనాల దృష్ట్యా చాలా సమస్యలు తలేత్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పొందిన తరువాత రేషన్ ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు ఎక్కడ నుంచి అయినా పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద అన్ని నియోజకవర్గలలో ఒక గ్రామ, ఒక పట్టణం తీసుకోవడం జరిగిందని వెల్లడించిన ఎమ్మెల్యే.పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రెండు డివిజన్(48వ, 10వ)ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు ఈ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సర్తజీ బేగం, మాజీ కార్పొరేటర్ అబూ బకర్, డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్, మట్టెడ కుమార్, లక్ష్మణ్ నాయక్, అమర్, శ్రీనివాస్, ఇంతియాజ్,డిప్యూటీ కమిషనర్ రవీందర్,ఆర్డిఓ రమేష్, తహసీల్దార్ భావ్ సింగ్,ఇతర నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్ల తర్వాత బయటకు వచ్చిన మైఖేల్ షుమాకర్




మైఖేల్ షుమాకర్.. ఫార్ములా వన్ ఆల్ టైమ్ గ్రేట్స్ లో ఒకడు. ఏకంగా ఏడుసార్లు వరల్డ్ ఛాంపియన్. అలాంటి రేసర్.. 11 ఏళ్ల కిందట స్కీయింగ్ చేస్తూ అనూహ్యంగా ప్రమాదానికి గురయ్యాడు. అప్పటి నుంచే ఇంటికే పరిమితమైన అతడు.. ఈ మధ్యే తన కూతురు పెళ్లికి హాజరైనట్లు యురోపియన్ మీడియా వెల్లడించింది. మైఖేల్ షుమాకర్ కూతురి పెళ్లి ఈ మధ్యే స్పెయిన్ లోని మలోర్కాలో జరిగింది. ఈ పెళ్లికి అతడు హాజర య్యాడని, కుటుంబ సభ్యులు, సన్నిహితులు మాత్రమే ఆ సమయంలో అక్కడ ఉన్నారని యురోపియన్ మీడియా చెబుతోంది. 2013లో ప్రమాదానికి గురైన తర్వాత ఇప్పటి వరకూ అతడు బయటకు రాలేదు. ఈ మధ్యే తన కూతురు గినా మారియా పెళ్లి జరగగా.. తన ఫ్యామిలీ విల్లాలో కొత్తగా పెళ్లయిన జంటను ఆశీర్వదించడానికి షుమాకర్ బయటకు వచ్చినట్లు జర్మనీకి చెందిన బిల్డ్ న్యూస్ పేపర్ తెలిపింది. అయితే ఆ తర్వాత ఫ్యామిలీ ఎస్టేట్ కు చెందిన గార్డెన్ లో జరిగిన వేడుకలకు మాత్రం అతడు రాలేదని తెలిపింది. పెళ్లి సమయంలో షుమాకర్ బయటకు వచ్చినప్పుడు కూడా అక్కడే ఉన్న సన్నిహితులు, ఇతర అతిథుల దగ్గర ఉన్న మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సదరు రిపోర్టు చెప్పింది. షుమాకర్ కు సంబంధించిన ఎలాంటి ఫొటోలు, వార్తలు మీడియాలో రాకుండా అతని కుటుంబం 11 ఏళ్లుగా జాగ్రత్తపడుతోంది. ఇక ఇప్పుడు తన తనయుడు మిక్ షుమాకర్ పెళ్లి ఈవెంట్ కు కూడా మైఖేల్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మిక్ ఎఫ్ఐఏ ఎండ్యూరెన్స్ ఛాంపియన్షిప్ లో ఆల్పైన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మైఖేల్ షుమాకర్ 2013లో ఆల్ప్స్ పర్వతాల్లో స్కీయింగ్ చేస్తూ ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే.. అతడు ప్రాణాలతో బయటపడినా.. అసలు నడవలేని, ఎవరినీ గుర్తుపట్టలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయాడు. 11 ఏళ్లుగా అతనికి సంబంధించి ఎలాంటి ఫొటోలు, వార్తలు బయటకు రాకుండా కుటుంబం చూసుకుంటోంది. మైఖేల్ షుమాకర్ ఫార్ములా వన్ ఆల్ టైమ్ గ్రేట్ రేసర్లలో ఒకడు. 1994 నుంచి 2004 వరకు అతడు ఏడుసార్లు వరల్డ్ ఛాంపియన్ గా నిలిచాడు. 2020లో లూయిస్ హామిల్టన్ అతని రికార్డును సమం చేశాడు. షుమాకర్ రిటైర్మెంట్ సమయానికి అత్యధిక విజయాలు (91), అత్యధిక పోల్ పొజిషన్స్ (68), అత్యధిక పోడియం ఫినిషెస్ (155) లాంటి రికార్డులను సొంతం చేసుకున్నాడు. అంతటి గ్రేట్ ఫార్ములా వన్ రేసర్ దశాబ్దకాలంగా ఇంట్లో మంచానికే పరిమితం కావడం మింగుడుపడనిదే.

# ప్రారంభమైన ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్



## - నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా మొదటి మ్యాచ్

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో టీమిండియా నేడు న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ దుబాయ్‌లో జరుగనుంది. ఈ టోర్నీలో భారత్ గ్రూప్-ఎలో ఉండగా భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ , శ్రీలంక ఉన్నాయి. భారత్ అక్టోబర్ 6న పాకిస్థాన్‌తో తలపడనుండగా.. 9న శ్రీలంకతో తలపడనుంది. అక్టోబర్ 13న ఆస్ట్రేలియాతో భారత్ చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-ఎలో జట్ల గురించి టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టార్ స్పోర్ట్స్‌లో హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాతో భారత్ చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగనున్నప్పటికీ.. ఆస్ట్రేలియా బలమైన జట్టు, ఎక్కడైనా ఓడించడం కష్టం. తాజాగా భారత్‌తో సిరీస్ గెలిచిన తర్వాత శ్రీలంక కూడా పెద్ద సవాల్‌గా మారనుంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక వంటి పటిష్టమైన జట్లు ఉన్నప్పటికీ.. భారత్‌కు ఆస్ట్రేలియా అతిపెద్ద పరీక్ష అని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను గెలుచుకునే అవకాశాల గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్.. 'ఈ టోర్నీని గెలవగల జట్లలో భారతదేశం ఉందని చెప్పాడు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, అద్భుతమైన స్పిన్నర్ దీప్తి శర్మ వంటి అనుభవజ్ఞులైన క్రీడాకారిణులు ఉన్న ఈ జట్టు ఈ టోర్నీని గెలవగలదు. వారు గొప్పగా క్రికెట్ ఆడుతున్నారు. ఇదే జోరును కొనసాగిస్తే టోర్నీని గెలవవచ్చు. భారత మహిళల జట్టు మైదానంలో ఉంటూ బేసిక్స్‌పై దృష్టి పెట్టాలి' అని హర్భజన్ సూచించాడు. మనసు పెట్టి ఆడాలని, అనవసర ఒత్తిడికి గురికావద్దని చెప్పాడు.

# ఇరానీ కప్‌లో సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ!

అరంగేట్ర సిరీస్ లోనే ఇంగ్లాండ్ ఆటగాళ్ల గుండెల్లో భయం సృష్టించిన సర్ఫరాజ్., ఇప్పుడు ఇరానీ కప్‌లో తెగ పరుగులు చేస్తున్నాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇరానీ కప్‌లో సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రోహిత్ శర్మ వంటి దిగ్గజ ఆటగాళ్లు కూడా సాధించలేని ఈ రికార్డును సర్ఫరాజ్ ఖాన్ సృష్టించాడు.ముంబై బ్యాట్స్‌మెన్ సర్ఫరాజ్ ఖాన్ 2024 ఇరానీ కప్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియాపై డబుల్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. ప్రస్తుత రంజీ ట్రోఫీ ఛాంపియన్స్ రెస్ట్ ఆఫ్ ఇండియా, ముంబై మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక ఫైనల్ రెండో రోజున సర్ఫరాజ్ ఈ ఘనత సాధించాడు. విశేషమేమిటంటే.. ఇరానీ కప్ చరిత్రలో ముంబై తరఫున డబుల్ సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు తొందరగానే ఔటైన తర్వాత అజింక్య రహానేతో కలిసి సర్ఫరాజ్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రహానే తన డిఫెన్సివ్ స్టైల్‌లో ఆడుతుండగా, సర్ఫరాజ్ మరో ఎండ్ నుంచి దూకుడు ప్రదర్శించాడు. దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ డబుల్ సెంచరీ చేశాడు. ఈ క్రమంలో 15వ ఫస్ట్ క్లాస్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సర్ఫరాజ్‌కి తనుష్ కోటియన్ నుండి మంచి మద్దతు లభించింది. వీరిద్దరూ కలిసి ముంబై స్కోరును 280/6 నుంచి 460కి తీసుకెళ్లారు. సర్ఫరాజ్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌ను కొనసాగించి చివరి సెషన్‌లో డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. సర్ఫరాజ్ 253 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. దీంతో ఇరానీ కప్ చరిత్రలో ముంబై తరఫున డబుల్ సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో గతంలో ముంబై బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోరు 1972లో ఆర్‌డి పార్కర్ చేసిన 195 పరుగులు. దానిని సర్ఫరాజ్ ఖాన్ బ్రేక్ చేశాడు. రోజు ఆట ముగిసే వరకు సర్ఫరాజ్ 221 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 25 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టాడు. మొత్తానికి ముంబై 537 పరుగులకి ఆలౌట్ అయ్యింది.




# మనీలాండరింగ్ కేసులో క్రికెటర్ అజారుద్దీన్‌కు సమన్లు!




మనీలాండరింగ్ కేసులో భారత మాజీ కెప్టెన్, దిగ్గజ బ్యాట్స్‌మెన్ మహ్మద్ అజారుద్దీన్‌కు ఈడీ సమన్లు ??జారీ చేసింది. 20 కోట్ల నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు సంబంధించినది. నేడు హైదరాబాద్ లోని ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరు కావాలని అజారుద్దీన్‌ను ఆదేశించింది. ఆయనకి ఇదే తొలి సమన్లు. ఇదివరకు అజారుద్దీన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. తన హయాంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు ఆయన ఈరోజు దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సి ఉంటుంది. హైదరాబాద్ లోని ఉప్పల్ లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియంలో డీజిల్ జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు, పందిరి కొనుగోలు కోసం కేటాయించిన రూ.20 కోట్లను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఇకపోతే, అజారుద్దీన్ భారత్ తరఫున 99 టెస్టులు, 334 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 45.04 సగటుతో 6215 పరుగులు, వన్డేల్లో 36.92 సగటుతో 9378 పరుగులు చేశాడు. టెస్టుల్లో 22 సెంచరీలు, 21 హాఫ్ సెంచరీలు.. వన్డేల్లో ఏడు సెంచరీలు, 58 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇది కాకుండా అజారుద్దీన్ వన్డేల్లో 12 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ స్కోరు టెస్టులో 199 పరుగులు, వన్డేలో 153 పరుగులు. అజారుద్దీన్ వన్డే ప్రపంచకప్‌లకు కూడా టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.

# రోహిత్‌కే వరల్డ్ కప్ కెప్టెన్సీ.. అభిమానుల డిమాండ్





కరీబియన్ గడ్డపై టీ20 వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న మరుక్షణమే పొట్టి క్రికెట్‌కు వీడ్కోలు పలికి రోహిత్ శర్మ అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కెప్టెన్‌గా దేశానికి తొలి ఐసీసీ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్ ప్రస్తుతం టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ లక్ష్యంగా జట్టును నడిపిస్తున్నాడు. అయితే.. మరో రెండు మూడు ఏండ్లలో టెస్టులు, వన్డేలకు కూడా రోహిత్ అల్విదా పలికే అవకాశముంది.ఈ నేపథ్యంలో భారత సారథి వచ్చే వన్డే వరల్డ్ కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. కానీ, అభిమానులు మాత్రం 2027 వన్డే వరల్డ్ కప్‌లో అతడే టీమిండియా కెప్టెన్‌గా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. రెండు టెస్టుల సిరీస్‌లో బంగ్లాదేశ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంలో కోచ్ గంభీర్‌తో కలిసి మాస్టర్ ప్లాన్ వేసిన రోహిత్ విజయవంతం అయ్యాడు. సిరీస్ ముగియడంతో రిలాక్స్ అవుతున్న హిట్‌మ్యాన్ తాజాగా ముంబైలో ఓ ఈవెంట్‌కు వెళ్లాడు. అక్కడ ఉన్నవాళ్లంతా అతడిని వచ్చే వరల్డ్ కప్ వరకూ సారథిగా ఉండాల్సిందిగా కోరారు.


# మంత్రి సురేఖ వ్యాఖ్యలపై చిత్రసీమ భగ్గు

### - మండిపడ్డ పరిశ్రమకు చెందిన ప్రముఖులు
### - చిరు సహా అగ్రతారలంతా ఆగ్రహం












కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సమంత, నాగచైతన్య, నాగార్జున పేర్లను ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె వ్యాఖ్యలపై చిత్రసీమ సీరియస్ అయ్యింది. ఆమె తీరును పరిశ్రమకు చెందిన వారంతా ముక్తకంఠంతో ఖండించారు. ఆమె బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక చిత్రసీమను బజారుకీడ్చడం తగదని హితవు పలికారు. కొండా వ్యాఖ్యలను ఖండిస్తూ అగ్ర కథానాయకుడు చిరంజీవి, వెంకటేశ్, మహేశ్ బాబు, రామ్‌గోపాల్ వర్మ, రవితేజ, దర్శకుడు శంకర్ తదితరులు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. గౌరవనీయులైన మహిళా మంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు చూసి నేను చాలా బాధపడ్డానని చిరంజీవి అన్నారు. త్వరితగతిన వార్తల్లో నిలిచేందుకు సెలబ్రిటీలు.. సినీ కుటుంబానికి చెందిన వ్యక్తులను సాఫ్ట్ టార్గెట్ చేసుకోవడం సిగ్గు చేటు. చిత్ర పరిశ్రమకు చెందిన సభ్యులపై ఇలాంటి మాటల దాడులను మేమంతా ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నాం. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, మరీ ముఖ్యంగా మహిళలపై ఇలాంటి ఆరోపణలు చేసి దిగజారవద్దు. సమాజాభివృద్ధి కోసం మేము మా నాయకులను ఎన్నుకుంటాం. ఇలాంటి వ్యాఖ్యలు చేసి వారు తమ స్థాయిని తగ్గించుకోకూడదు. రాజకీయ నాయకులు, గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవారు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలవాలని చిరంజీవి పేర్కొన్నారు. నాగార్జున కుటుంబాన్ని అత్యంత దారుణంగా అవమానపరిచిన కొండా సురేఖ కామెంట్లకు నేను షాక్ అయ్యా. ఆమె తన రాజకీయ ప్రత్యర్థి మీద పగ తీర్చుకునే క్రమంలో అత్యంత గౌరవప్రదమైన నాగార్జున కుటుంబాన్ని లాగడం ఏ మాత్రం సహించకూడనిదని దర్శకుడు రాంగోపాల్ వర్మ అన్నారు. ఇతరుల వ్యక్తిగత పరిస్థితిని రాజకీయాల కోసం వాడటం నన్నెంతో బాధించింది. బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని నటుడు వెంకటేశ్ అన్నారు. ముఖ్యమైన నాయకత్వ స్థానాల్లో ఉన్న వ్యక్తులు సంయమనం, సానుభూతి పాటించాలని కోరుతున్నా. మీ చర్యలు, మాటలు జనాల్లో స్ఫూర్తి నింపేలా ఉండాలని కోరుకుంటున్నా అని వెంకటేశ్ పేర్కొన్నారు. ఓ కేబినెట్ మంత్రి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వినటం చాలా బాధాకరం. ఎలాంటి సమాజంలో మనం బతుకుతున్నాం అని నిర్మాత స్వప్నదత్ అన్నారు. ప్రతిసారీ రాజకీయ నాయకులు సినీ పరిశ్రమకు చెందినవారిపై ఇలాంటి నిందలు వేయడం కోపం తెప్పిస్తోందని మంచు లక్ష్మి అన్నారు. రాష్ట్రంలో ఏదైనా భయంకరమైన సంఘటన జరిగినప్పుడు రాజకీయ నాయకులు వారి అజెండాల కోసం సినీ ప్రముఖుల నుంచి మద్దతు కోరుతారు. ఓ మహిళ నుంచి ఇలాంటి ఆరోపణలు మరింత ఎక్కువ బాధ కలిగిస్తున్నాయి. ఇలా రాజకీయాల్లోకి లాగొద్దు. ఇది చాలా అన్యాయం అన్నారు. మీరు కేవలం మహిళలను అవమానించడమే కాదు.. తెలంగాణకు గర్వకారణమైన మొత్తం సినీ పరిశ్రమను అగౌరపర్చారు. ఇలాంటి విషయాల నుంచి ప్రజలను పాలించడం వైపు దృష్టి మరల్చండి. మీ గౌరవం ఇప్ప టికే తగ్గిపోయింది. దానిని మరింత దిగజార్చద్దనిహీరో సుధీర్ బాబు పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాలను రాజకీయ వివాదంలోకి లాగడం గీత దాటడమే. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు.. ఇతరులపై గౌరవంగా వ్యవహరించాలి. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నిరాధార, నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేస్తే తేలిగ్గా తీసుకోం. ఇలాంటి ఆరోపణలనుమేంఎన్నటికీసహించబోంఅని నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు.



# సినిమా వాళ్లను టార్గెట్ చేయడం ఫ్యాషన్

### - మండిపడ్డ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు. బాధ్యతగల పదవిలో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికారు. మంత్రిగా కొండా సురేఖకు ఏం తెలుసో తెలీదో గానీ.. ముందు గైడ్ లైన్స్ ఫాలో కావాలని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ సినిమా ఇండస్ట్రీలో వారిని టార్గెట్ చేసి మాట్లాడటం తమాషా అయిపోయిందంటూ మండిపడ్డారు. చిత్ర పరిశ్రమ, అందులో పని చేసే వారంటే ఎందుకు అంత చులకన అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటివి రిపీట్ కాకుండా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మరో దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఘాటుగా స్పందించారు. 'అక్కినేని నాగార్జున కుటుంబం పై కొండా సురేఖ మాట్లాడిన తీరు చాలా బాధాకరం. రాజకీయ ప్రయోజనాల కోసం సినిమా వారిని టా÷-గ్గ÷ట్ చేయడం శోచనీయం. రాష్టాల్లో ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా మేమున్నామంటూ మొదటగా ముందుకు వచ్చే సినిమా వారిని చులకన చేస్తూ మాట్లాడటం తప్పుడు సంప్రదాయం. సురేఖ గారు ఇది మొదలెట్టింది మీరే.. దీన్ని సంస్కారవంతంగా ముగించాల్సిన బాధ్యత కూడా మీదే' అని హరీశ్ శంకర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# దేవర విజయోత్సవ వేడుక

### - సక్సె మీట్ పెట్టలేక పోయామన్న నాగవంశీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఈ ఈవెంట్‌ను భారీగా నిర్వహించాలని అనుకున్నప్పటికీ అనుమతులు లభించలేదని తెలిపారు. సక్సెస్ మీట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరారు. 'దేవర'ని ఈ స్థాయిలో ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించలేకపోవడంతో విజయోత్సవ వేడుకనైనా ఘనంగా చేయాలని ఎన్టీఆర్ ఎంతో భావించారు. మేము ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉన్న కారణంగా మా వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బహిరంగ వేదికలకు అనుమతులు పొందలేకపోయాం. ఈ పరిస్థితి మా నియంత్రణలో లేదు. ఈ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాం. వేదిక అనుమతి కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం. మీ ప్రేమతో ఎన్టీఆర్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నానని పోస్ట్ పెట్టారు. ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే హవా కొనసాగించిన 'దేవర'.. విడుదలయ్యాక కూడా మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది. ఇప్పటివరకు రూ.396 కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం తాజాగా ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ అలరించగా విలన్‌గా సైఫ్ అలీఖాన్ కనిపించిన సంగతి తెలిసిందే.



# మీ రాజకీయాల కోసం నా పేరుని వాడుకోవడం ఆపేయండి..

### - కొండా సురేఖ వ్యాఖ్యలపై రకుల్ ప్రీత్ సింగ్ ఫైర్




తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఘాటుగా స్పందించింది. మీ రాజకీయాల కోసం తన పేరును ఇకనుంచి అయిన తీయడం మానేయాలంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు టాలీవుడ్ సినీ నటులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న విషయం తెలిసిందే. అక్కినేని ఫ్యామిలీతో పాటు టాలీవుడ్ నటి సమంత, బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్‌లపై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. ఇక ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే సమంతకు, నాగార్జునకు పలువురు మద్దతుగా నిలిచారు. ఈ కామెంట్స్‌పై టాలీవుడ్ సెలబ్రిటీలు చిరంజీవి, నాని, వెంకటేశ్, మంచు లక్ష్మి, సుధీర్ బాబు, శ్రీకాంత్ ఓదెలతోపాటు పలువురు స్పందించారు. ఇప్పుడు తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా స్పందించింది.ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మకతకి.. నైపుణ్యానికి తెలుగు సినిమా ఇండస్ట్రీని ప్రతీకగా చూస్తున్నారు. నేను ఈ ఇండస్ట్రీలో చాలా కాలం ప్రయాణించాను ఇంకా అది కొనసాగిస్తున్నాను. ఇటువంటి ఇండస్ట్రీలో మహిళల గురించి నిరాధారమైన దుర్మార్గమైన పుకార్లు వినడం బాధాకరంగా ఉంది. మరి దారుణమైన విషయం ఏంటంటే అవి ఇంకొక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళ నుండి వినడం ఇంకా మనసు విరిచేసేలా ఉంది. గౌరవం కోసం మనం నోరు తెరవకుండా ఉంటే దాన్ని మా బలహీనతగా చూస్తున్నారు.నాకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదు. రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులతో కానీ పార్టీలతో కానీ నాకు ఎటువంటి సంబంధం లేదు. నా పేరు ని తప్పుడు ఆరోపణలతో మీ రాజకీయాల కోసం వాడుకోవడం ఆపేయండి. ఆర్టిస్ట్‌లను ఈ రాజకీయాల నుంచి దూరంగా ఉంచండి. రాజకీయ విమర్శల కోసం, న్యూస్ హెడ్‌లైన్‌ల కోసం అర్థం లేని కథల్లో మమ్మల్ని లాగకండి అంటూ రకుల్ చెప్పుకోచ్చింది.

# 'గాంధీజీ'పై వెబ్ సిరీస్.. సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్

జాతిపిత మహాత్మా గాంధీపై వెబ్ సిరీస్ రాబోతుంది. ఇప్పటివరకు గాంధీజీపై ఎన్నో సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మహాత్ముడి జీవిత కథతో మరో వెబ్ సిరీస్ రాబోతుంది. స్కామ్ 1992, అలీఘర్, షాహిద్, స్కూప్ వంటి సంచలన చిత్రాలు తెరకెక్కించిన బాలీవుడ్ దర్శకుడు హన్సల్ మెహతా ఈ సిరీస్‌కు దర్శకత్వం వహించబోతుండగా.. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియో నిర్మించబోతుంది. ఈ సినిమాలో గాంధీజీ పాత్రలో స్కామ్ 1992 నటుడు ప్రతీక్ గాంధీ నటించబోతున్నాడు.అయితే ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను మేకర్స్ పంచుకున్నారు. ఈ సిరీస్‌కు ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ వెబ్ సిరీస్ గురించి ఏఆర్ రెహమాన్ మాట్లాడుతూ.. గాంధీ జయంతి సందర్భంగా ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ చేయబోతున్నా. ఈ చిత్రంలో గాంధీజీ జీవితం, సౌత్ ఆఫ్రికాలో ఆయన గడిపిన క్షణాలు, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం గురించి ఉండబోతున్నట్లు తెలిపాడు. హన్సల్ మెహతా దర్శకత్వంలో వస్తున్న ఈ సిరీస్‌కు సంగీతం అందించడం గౌరవంగా ఉందంటూ రెహమాన్ తెలిపాడు.